NATIONAL DAIRY DEVELOPMENT BOARD

# ముఖ్యమైన  పశువులవ్యాధులకు సంప్రదాయ ఆయుర్వేద చికిత్సా పద్ధతులు













TDU
INSTITUTE OF TRANSDISCIPLINARY HEALTH SCIENCES & TECHNOLOGY

# పొదుగు వాపు వ్యాధి


కలబంద




పసుపు


నిమ్మకాయ


సున్నం

## నీటి ఆధారిత తయారి

**కావలసిన పదార్థములు** : ఒక రోజుకు

కలబంద-250గ్రా, పసుపు-50గ్రా, సున్నం-15గ్రా, నిమ్మకాయలు-6

**తయారుచేయు విధానము :**

(i) ముందుగా కలబంద యొక్క ముల్లులను తీసి చిన్న చిన్న ముక్కలుగా చేసి పెట్టుకోవాలి.

(ii) ఈ ముక్కలకు పసుపు మరియు సున్నం కలిపి మిక్సీలో వేసి ఎర్రటి పేస్ట్‌ను తయారు చేసుకోవాలి.

**ఉపయోగించు విధానం :**

(i) పొదుగును శుభ్రంగా కడిగి అన్ని రొమ్ముల నుండి పాలు పూర్తిగా పిండేయాలి. (ii) చేతి నిండుగా పేస్టును తీసుకొని 200 మి.లీ నీటితో కలిపి పలుచగా చేయండి. (iii) పలుచగా చేసిన ఈ పేస్ట్‌ని రోజుకి 10 సార్లు - 5 రోజుల పాటు గట్టిగా రుద్ది రాయండి. రాసే ప్రతిసారి (i) లో చెప్పిన విధానాన్ని పాటించండి (iv) చివరి రోజున చమురు ఆధారిత తయారీ విధానాన్ని పాటించండి. (v) రెండు నిమ్మకాయలను రెండు బద్దలుగా కోసి నోటి దవడలో ఉంచాలి. ఈ విధంగా రోజుకి మూడు సార్లు చొప్పున మూడు రోజులు పెట్టాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# A¤ WOÀj ÞÑ`¶Q¶kÀc-jO¶ n¶j fg¸b ›Obi



0|je²`|





నువ్వులనూనె/
ఆవనూనె



నిమ్మకాయ



సున్నం



పసుపు

## చమురు ఆధారిత తయారీ

**కావలసిన పదార్ధములు :** ఒక రోజుకు

కలబంద ఆకులు-250 గ్రా, పసుపు-50 గ్రా, సున్నం-15 గ్రా, నిమ్మకాయలు-6, నువ్వుల నూనె/ఆవ నూనె 600 మి.లీ

**తయారుచేయు విధానము :**

(i) కలబంద యొక్క ముల్లులను తీసి చిన్న చిన్న ముక్కలుగా చేసి పెట్టుకోవాలి.

(ii) ఈ ముక్కలకు పసుపు మరియు సున్నం కలిపి మిక్సీలో వేసి ఎర్రటి పేస్టుగా చేయండి.

**వాడు విధానం :**

(i) పొదుగును శుభ్రంగా కడిగి అన్ని రొమ్ముల నుండి పాలు పూర్తిగా పిండి పొదుగును పొడిబారనివ్వండి. (ii) చేతి నిండుగా పేస్టును తీసుకొని 200 మి.లీ నువ్వుల నూనె/ఆవ నూనె తో కలిపి పలుచగా చేయండి. (iii) పలుచగా చేసిన నూనె తో కలిపిన మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు 5 రోజుల పాటు గట్టిగా రుద్ది రాయండి. రాసే ప్రతిసారి (i) లో చెప్పిన విధానాన్ని పాటించండి (iv) రెండు నిమ్మకాయలను బద్దలుగా కోసి దవడలోఉంచండి. ఇలా రోజుకి 3 సార్లు 3 రోజుల పాటు చేయాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# చన్నురంధ్రంలో అవరోధం



అప్పుడే తుంచి
శుభ్రం చేసిన వేప ఆకు
ఈనె





పసుపు

వెన్న



లేదా



నెయ్యి

**కావలసిన పదార్థములు :**

అప్పుడే తుంచి, శుభ్రం చేసిన వేప ఆకు ఈనె, పసుపు, వెన్న లేదా నెయ్యి

**తయారుచేయు విధానము :**

(i) చన్ను పొడుగును బట్టి ఈనె పొడుగును కత్తిరించుకోవాలి.

(ii) వెన్న, పసుపు కలిపిన మిశ్రమాన్ని వేప ఆకు ఈనె కు బాగా పట్టించాలి.

(iii) మూసుకున్న చన్ను మొనని బాగా శుభ్రము చేయాలి.

**వాడు విధానం :**

(i) మిశ్రమాన్ని పట్టించిన వేప ఆకు ఈనె యొక్క కత్తిరించబడిన సన్నని మొనని మూసుకున్న చన్నులోనికి పోవునట్లుగా గడియారం ముల్లుకు వ్యతిరేక దిశగా తిప్పాలి. (ii) పాలు పితికిన తరువాత ప్రతిసారి కొత్త వేప ఆకు ఈనెనే వాడండి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# పొదుగుకు నీరు దిగుట



నువ్వులనూనె/
ఆవనూనె





పసుపు



వెల్లుల్లి

**కావలసిన పదార్థములు :** ఒక్క మోతాదుకు
నువ్వులనూనె లేదా ఆవనూనె -200 మి.లీ., పిడికెడు పసుపు,
వెల్లుల్లి-2 రెబ్బలు

**తయారుచేయు విధానము :**

(i) వేడి చేసిన నూనెలో పసుపు మరియు సన్నగా తురిమిన వెల్లుల్లిని వేయాలి.

(ii) మంచి వాసన వచ్చేవరకు బాగా కలుపుతూ వేడి చేయాలి (మరగపెట్ట కూడదు).

(iii) తర్వాత చల్లారనివ్వాలి.

**వాడు విధానం :**

(i) నీరు దిగి వాపు కనబడిన ప్రాంతం మీద లేదా మొత్తం పొదుగు మీద బలంగా ఈ మిశ్రమాన్ని వలయాకారంలో తిప్పుతూ రాయాలి. (ii) రోజుకి 4 సార్లు చొప్పున 3 రోజులు రాయాలి

**గమనిక :**

ఈ మందు రాసేముందు అది పొదుగువాపు కాదని నిర్ధారించుకోవాలి

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# మాయ పడకుండా ఉండుట


ముల్లంగి




బెండ కాయ


బెల్లం


ఉప్పు

**కావలసిన పదార్థములు :**

తెల్ల ముల్లంగి-1, బెండ కాయలు -1.5 కిలోలు, బెల్లం, ఉప్పు అవసరమైనంత

**తయారుచేయు విధానము :**

బెండ కాయని రెండు ముక్కలుగా చేయవలెను.

**వాడు విధానం :**

( i ) ఈనిన తరువాత 2 గంటల లోపల ఒక ముల్లంగి దుంపను తినిపించాలి. (ii) ఈనిన 8 గంటల తర్వాత కూడా మాయ పడకుండా అలానే వుంటే 1.5 కిలోల బెండ కాయలకు, బెల్లం మరియు ఉప్పుతో కలిపి తినిపించాలి. (iii) ఈనిన 12 గంటల తర్వాత కూడా మాయ పడకుండా అలానే వుంటే వేలాడే మాయ మొదలు వద్ద సన్నని తాడుతో కట్టి దానికి 2 అంగుళాలు కింద కత్తిరించి వదలాలి. తాడు తీసిన తరువాత పశువు శరీరం లోకి  దానంతట అదే వెళ్ళుట గమనించండి. (iv) అంటిపెట్టు కున్న మాయను చేతితో తీసివేయడానికి ప్రయత్నించవద్దు. (v) నాలుగు వారాల పాటు, వారానికి ఒక్కసారి ఒక పెద్ద ముల్లంగి దుంపను తినిపించాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# గొడ్రాలుతనపు సమస్య



ముల్లంగి




కలబంద


నల్లేరు


మునగ


కరివేపాకు


ఉప్పు


బెల్లం


పసుపు

**వాడు విధానం :**

(i) ఎదకు వచ్చిన మొదటి లేదా రెండవ రోజు చికిత్సను ప్రారంభించాలి

(ii) ఆయా పదార్థములను తాజాగా రోజుకి ఒక్కసారి ఈ క్రింద సూచించిన క్రమంలో బెల్లము, ఉప్పుతో కలిపి తినిపించాలి

(1) తెల్ల ముల్లంగి రోజుకి ఒక్కటి చొప్పున 5 రోజులు.

(2) రోజుకు ఒక కలబంద ఆకు చొప్పున 4 రోజులు.

(3) రోజుకి 4 గుప్పిళ్ల చొప్పున మునగ ఆకు 4 రోజులు.

(4) రోజుకి 4 గుప్పిళ్ల చొప్పున నల్లేరు 4 రోజులు.

(5) రోజుకి 4 గుప్పిళ్ల చొప్పున కరివేపాకు + 5 గ్రాముల పసుపు మిశ్రమం 4 రోజులు.

(6) పై విధంగా తినిపించినా కూడా గర్భము దాల్చని ఎడల పై విధనాన్ని పునరావృతం చేయండి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# మెయ్యకు చికిత్స




కలబంద
గుజ్జు





పసుపు



అత్తిపత్తి ఆకు

**కావలసిన పదార్థములు :**

కలబంద గుజ్జు (ఒక ఆకు నుండి తీసిన), పసుపు-1 స్పూను, అత్తిపత్తి ఆకు-2 గుప్పెళ్ళు

**తయారుచేయు విధానము :**

(i) కలబంద మట్టను చీల్చి, గుజ్జును సేకరించాలి

(ii) జిగట పోయేవరకు నాలుగైదు సార్లు బాగా కడగాలి

(iii) కడిగిన గుజ్జును 1 లీటరు నీళ్ళల్లో వేసి కలపాలి.

(iv) ఈ మిశ్రమానికి 1 స్పూను పసుపు కలిపి అర లీటరు అయ్యేవరకు మరిగించి చల్లార్చాలి.

(v) అత్తిపత్తి ఆకు పేస్టుని వేరుగా తయారు చేసుకోండి.

**వాడు విధానం :**

(i) మెయ్యను శుభ్ర పరచవలెను.

(ii) చల్లారిన మిశ్రమాన్ని బయటకు వచ్చిన మెయ్య పైన చల్లాలి.

(iii) పూర్తిగా ఆరిపోయిన తరువాతనే అత్తి పత్తి ఆకు పేస్టును రాయాలి.

(iv) మెయ్య లోపలికి వెళ్ళేవరకు ఈ ప్రక్రియను పునరావృతం చేయాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# గాలికుంటు వ్యాధి/నోటి పుండ్లకు చికిత్స




**కావలసిన పదార్ధములు :** ఒక్క మోతాదుకు

జీలకర్ర-10 గ్రా, మెంతులు-10 గ్రా, మిరియాలు-10 గ్రా, పసుపు-10 గ్రా, వెల్లుల్లి-4 రెబ్బలు, కొబ్బరి కాయ-1, బెల్లం-120 గ్రా

**తయారుచేయు విధానము :**

(i) జీలకర్ర, మెంతులు, మిరియాలను నీటిలో 20 - 30 నిముషాలు నానబెట్టాలి.

(ii) అన్నింటినీ నూరి పేస్టుగా తయారు చెయ్యాలి.

(iii) ఈ పేస్టుకి కొబ్బరి తురుముని చేర్చి, చేతితో కలపాలి.

(iv) ప్రతిసారి ఈ మిశ్రమాన్ని తాజాగా తయారు చేసుకోవాలి.

**వాడు విధానం :**


(i) ఈ పేస్టుని నోటిలోను, నాలిక మీద అంగిటిలోను బాగా రాయాలి

(ii) రోజుకి మూడు సార్లు చొప్పున 3 - 5 రోజులు ఈ పూత మందును వాడాలి.


వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# గాలికుంటు వ్యాధి/కాలి పుండ్లకు చికిత్స





కుప్పి ఆకులు



వేప ఆకులు




వెల్లుల్లి



పసుపు





కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనె



గోరింటాకు



తులసి ఆకులు



సీతాఫల ఆకులు

**కావలసిన పదార్థములు :**

కుప్పి ఆకులు-పిడికెడు, వెల్లుల్లి-10 రెబ్బలు, వేప ఆకులు-పిడికెడు, కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనె-500 మి.లీ, పసుపు-20 గ్రా, గోరింటాకు-పిడికెడు, తులసి ఆకులు-పిడికెడు

**తయారుచేయు విధానము :**

(i) దినుసులు అన్నింటిని రుబ్బి పేస్టుగా చేయాలి

(ii) ఈ మిశ్రమానికి 500 మి.లీ ల కొబ్బరి లేదా నువ్వులనూనెతో కలిపి మరిగించి చల్లార్చాలి.


**వాడు విధానం :**

(i) పుండ్ల గాయాన్ని శుభ్రపరిచి ఈ మిశ్రమాన్ని నేరుగా గాయం మీద రాయవచ్చు లేదా గాజు గుడ్డతో కట్టు కట్ట వచ్చు.

(ii) ఒకవేళ పుండ్లలో పురుగులు ఉంటే మొదటి రోజు కొబ్బరి నూనె లేదా నువ్వుల నూనెలో కర్పూరం కలిపి రాయాలి లేదా సీతాఫల ఆకుల పేస్టును రాస్తే పురుగులు పోతాయి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# జ్వరము




**కావలసిన పదార్ధములు :** ఒక్క రోజుకు

వెల్లుల్లి-2 రెబ్బలు, ధనియాలు-10 గ్రా, జీలకర్ర-10 గ్రా, తులసి-ఒక గుప్పెడు, బిర్యానీ ఆకులు-10 గ్రా, మిరియాలు-10 గ్రా, తమలపాకులు-5, ఉల్లి-2, పసుపు-10 గ్రా, నేలవేము ఆకుల పొడి-20 గ్రా, సబ్జా ఆకులు-ఒక గుప్పెడు, వేప ఆకులు-ఒక గుప్పెడు, బెల్లం-100 గ్రా

**తయారుచేయు విధానము :**

(i) జీలకర్ర, మిరియాలు, ధనియాలను 15 నిమిషాలు నీటిలో నానబెట్టాలి

(ii) అన్ని పదార్ధాలను మిక్సీలో వేసి ఆడించి పేస్టుగా తయారు చేయాలి.

**వాడు విధానం :**

చిన్న మోతాదులో ప్రొద్దున , సాయంత్రం తినిపించాలి

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# పారుడు వ్యాధి



మెంతులు





మిరియాలు



ఉల్లి



గసగసాలు



జీలకర్ర



పసుపు




వెల్లుల్లి



కరివేపాకు



బెల్లం



ఇంగువ

**కావలసిన పదార్ధములు :** ఒక్క రోజుకు

మెంతులు-10 గ్రా, ఉల్లి-1, వెల్లుల్లి-1రెబ్బ, జీలకర్ర-10 గ్రా, పసుపు-10 గ్రా, కరివేపాకు- గుప్పెడు, గసగసాలు-5 గ్రా, మిరియాలు-10 గ్రా, బెల్లం-100 గ్రా, ఇంగువ-5 గ్రా

**తయారుచేయు విధానము :**

(i) జీలకర్ర, ఇంగువ, గసగసాలు మరియు మెంతులను వేయించాలి.

(ii) చల్లారిన తరువాత వాటిని మిక్సీలో ఆడించాలి.

(iii) దీనికి మిగిలిన ఉల్లి, వెల్లుల్లి, కరివేపాకు, బెల్లం, పసుపు, మిరియాలు కలిపి మరలా మిక్సీ లో వేసి పేస్టుగా చేయాలి.

**వాడు విధానం :**

(i) ఆ పేస్టును ఉండలుగా చేయాలి


(ii) ఈ ఉండలను పశువుకు రోజుకి ఒకసారి చొప్పున 1-3 రోజులు తినిపించాలి. పరిస్థితి మెరుగయ్యే వరకు ఇలాగే తినిపించాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# కడుపు ఉబ్బరం / అజీర్ణం



ఉల్లి



వెల్లుల్లి



ఎండు మిరపకాయలు





మిరియాలు



తమలపాకులు



అల్లం



జీలకర్ర



పసుపు



బెల్లం



ఉప్పు

**కావలసిన పదార్థములు : ఒక్క రోజుకు**

ఉల్లి-100 గ్రా, వెల్లుల్లి-10 రెబ్బలు, ఎండు మిరపకాయలు-2, జీలకర్ర-10 గ్రా, పసుపు-10 గ్రా, బెల్లము-100 గ్రా, మిరియాలు-10 గ్రా, తమలపాకులు-10, అల్లం-100 గ్రా

**తయారుచేయు విధానము :**

(i) ముందుగా మిరియాలు, జీలకర్రను ఒక అర గంట సేపు నీటిలో నానబెట్టాలి.

(ii) అన్ని పదార్థాలను కలిపి మిక్సీలో వేసి ఆడించి పేస్టుగా తయారు చేయాలి.

**వాడు విధానం :**

(i) పేస్టును ఉండలుగా చేసి పెట్టుకోవాలి.

(ii) ఈ ఉండలకు కొంచెం ఉప్పు అద్ది రోజుకు 3-4 సార్లు 3 రోజుల వరకు తినిపించాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# నట్టల నివారణ



ఉల్లి





మిరియాలు




వెల్లుల్లి



పసుపు



ఆవాలు




వేప ఆకులు




జీలకర్ర



బెల్లం



అరటి దవ్వ.



తుమ్మి ఆకులు



కాకర కాయ

**కావలసిన పదార్థములు :** ఒక్క రోజుకు

ఉల్లి-1, వెల్లుల్లి-5 రెబ్బలు, ఆవాలు-10 గ్రా, వేప ఆకులు-గుప్పెడు, జీలకర్ర-10 గ్రా, కాకర కాయ-50 గ్రా., పసుపు-5 గ్రా, మిరియాలు-5 గ్రా, అరటి దవ్వ-100 గ్రా, తుమ్మి ఆకులు-1 గుప్పెడు, బెల్లము-100 గ్రా.

**తయారుచేయు విధానము :**

(i) జీలకర్ర, మిరియాలు మరియు ఆవాలు 30 నిమిషాల పాటు నీటిలో నాన పెట్టవలెను.

(ii) మిగిలిన పదార్థాలలో కలిపి దీనిని ఒక మిశ్రమం వలే తయారు చేయవలెను.

**వాడు విధానం :**

(i) ఆ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేయవలెను.

(ii) ఈ ఉండలను కొంచెం ఉప్పుతో అద్ది రోజుకి ఒకసారి చొప్పున 3 రోజుల పాటు తినిపించవలెను.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# జోరీగలు/బాహ్య పరాన్నజీవులు




వెల్లుల్లి






పసుపు



వేప ఆకు



పులికంప



వస



వేప కాయలు



తులసి ఆకులు

**కావలసిన పదార్థములు :**

వెల్లుల్లి-10 రెబ్బలు, వేప ఆకు-గుప్పెడు, వేప కాయలు-గుప్పెడు, వస/వడజ-10 గ్రా, పసుపు-20గ్రా, పులికంప ఆకులు-గుప్పెడు, తులసి ఆకులు ఒక గుప్పెడు

**తయారుచేయు విధానము :**

(i) అన్నింటిని మిక్సీలోవేసి ఆడించాలి.

(ii) వీటిలోకి ఒక లీటరు పరిశుభ్రమైన నీటిని కలపాలి.

(iii) పరిశుభ్రమైన గుడ్డతో గానీ ఫిల్టరుతో గానీ వడపోయాలి.

(iv) స్ప్రే సీసాలో ఈ ద్రవాన్ని నింపాలి.

**వాడు విధానం :**

(i) పశువు శరీరమంతా ఈ మందు పిచికారీ చెయ్యాలి. (ii) పశువుల శాలలో, పగుళ్లలోనూ, మూలలలోను కూడా పిచికారీ చెయ్యాలి. (iii) ఈ ద్రావకంలో ముంచిన గుడ్డతో కూడా పశువు శరీరం పై  రాయవచ్చును. (iv) బాహ్యపరాన్న జీవులు నశించు వరకు వారానికి ఒకసారి ఈ మందుని పిచికారీ చేయాలి. (v) రోజులో ఎండ కాసే సమయంలో మాత్రమే ఈ విధానాన్ని పాటించవలెను.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# అమ్మవారి పొక్కులు/పురిపిడి కాయలు/పగుళ్ళు


వెల్లుల్లి





వెన్న


పసుపు


వేప ఆకులు


జీలకర్ర


సబ్జా ఆకులు

### కావలసిన పదార్థములు :

వెల్లుల్లి-5 రెబ్బలు, పసుపు-10 గ్రా, జీలకర్ర-15 గ్రా, సబ్జా ఆకులు-గుప్పెడు, వేప ఆకులు-గుప్పెడు, వెన్న/నెయ్యి -50 గ్రా.

### తయారుచేయు విధానము :

(i) జీలకర్రను 15 నిమిషములు నీటిలో నానబెట్టాలి.

(ii) పదార్థాలు అన్నింటిని కలిపి మిక్సీలో ఆడించి పేస్ట్ చెయ్యాలి.

(iii) దానికి వెన్న చేర్చి బాగా కలపాలి.


### వాడు విధానం :

(i) ప్రభావిత భాగం పై వీలైనన్ని సార్లు తగ్గే వరకు రాయాలి.

(ii) చర్మపు ఉపరితలాన్ని శుభ్రపరచి ఆరిన తరువాత మాత్రమే మందును రాయాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# అలెర్జీ/విషప్రభావ/విషపు జంతు కాటు





తమలపాకులు



ఉప్పు



మిరియాలు



బెల్లం

**కావలసిన పదార్థములు :** ఒక మోతాదుకు

(తమిళ సంప్రదాయ సిద్ధ వైద్య చికిత్స ప్రకారం: ముగ్గురు రాజులు)
తమలపాకులు-10, మిరియాలు-10 గ్రా, ఉప్పు-10 గ్రా,
బెల్లం-కావలసినంత

**తయారుచేయు విధానము :**

(i) ఈ పదార్థములను మిక్సీలో వేసి పేస్టుగా చేయాలి.

(ii) ఆ పేస్టుకు బెల్లాన్ని కలపాలి.

**వాడు విధానం :**

(i) ఈ మందును కొంచెం కొంచెం మోతాదులో తినిపించాలి.

(ii) రోజుకి 3 మోతాదులు రెండు వారాల వరకు తినిపించాలి.

(iii) పరిస్థితి మరీ విషమించినప్పుడు అదే మందు రసాన్ని (బెల్లం లేకుండా) గంటకు ఒకసారి 2-3 చుక్కలు కంటిలో వెయ్యాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# మోకాళ్ళ వాపు



కలబంద






వెల్లుల్లి



సున్నం



నువ్వుల నూనె



నల్లేరు



పసుపు

**కావలసిన పదార్థములు :**

కలబంద-100 గ్రా
సున్నం-10 గ్రా
నల్లేరు కాండము - 100 గ్రా
పసుపు- 15 గ్రా
వెల్లుల్లి- 5 రెబ్బలు
నువ్వులనూనె – 1 లీటరు

**తయారుచేయు విధానము :**

(i) అన్ని పదార్థములు కలిపి పేస్టుగా చేసు కోవాలి.

(ii) దానిని నువ్వుల నూనెలో వేసి మరిగించి చల్లార్చాలి.

**వాడు విధానం :**

(i) ఈ లేపనాన్ని మోకాళ్ళ వాపు మీద రోజుకి నాలుగైదు సార్లు రాయాలి.

(ii) రోజుకి రెండు సార్లు వేన్నీళ్ళతో కాపడం పెట్టాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# `Q¶



అడ్డ సరం





మిరియాలు



తులసి



వెల్లుల్లి



పసుపు



బెల్లం

**కావలసిన పదార్ధములు :** ఒక రోజుకి సరిపోయే మందు కొరకు

అడ్డసరం ఆకు- 1
తులసి- గుప్పెడు ఆకులు
వెల్లుల్లి- 5 గబ్బములు
పసుపు- 10 గ్రా
మిరియాలు- 10 గ్రా
బెల్లం – కావలసినంత

**తయారుచేయు విధానము :**

(i) మిరియాలను 15-20 నిమిషములు నానబెట్టి, మిక్సీలో ఆడించి పెట్టుకోవాలి.

(ii) అన్ని పదార్ధములను కలిపి మిక్సీలో ఆడించి బెల్లం తో కలిపి పేస్టుగా చేయాలి.

**వాడు విధానం :**

రోజుకి 2-3 సార్లు తగ్గేవరకు తినిపించాలి.

TDU

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# ఈనిన తరువాత లేవలేక పోవుట



నాటు కోడి గుడ్డు





నల్లేరు



మునగ ఆకులు



బెల్లం

**కావలసిన పదార్ధములు :** ఒక డోసుకు కాలవలసినవి

నాటు కోడి గుడ్లు-2, మునగ ఆకు-4 గుప్పెళ్ళు, నల్లేరు కాండములు-4 గుప్పెళ్ళు, బెల్లం–కావలసినంత

**తయారుచేయు విధానము :**

(i) ఉడికించని తాజా గుడ్డు తీసుకోవాలి.

(ii) మునగ, నల్లేరు ఆకులను విడివిడిగా కలిపి మిక్సీలో వేసి తరువాత బెల్లం కలిపి పేస్టుగా చేయాలి.

**వాడు విధానం :**

(i) ఒక పూటకు రెండు గుడ్లు చొప్పున (గుడ్డు పెంకుని కొంచెం చిట్లించి పెంకు తో సహా) రోజుకు మూడు సార్లు తినిపించాలి.

(ii) మునగ ఆకుల నాలుగు గుప్పెళ్ళు పేస్టుగా చేసి బెల్లంతో కలిపి తినిపించాలి.

(iii) మునగ ఆకు పేస్ట్ తినిపించిన 2 గంటల తరువాత నాలుగు గుప్పెళ్ళు నల్లేరు కాండంను పేస్టుగా చేసి బెల్లంతో కలిపి తినిపించాలి.

(iv) పైన చెప్పిన (ii) (iii) విధానాలను ప్రతి రెండు గంటలకు ఒకసారి మార్చి మార్చి తినిపించాలి.

(v) నాలుగు రోజుల వరకు పశువును పైకి లేపే ప్రయత్నం చేయకూడదు.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# పురుగుమందులు/సైనైడ్ విషం/ఫంగస్ విషములకు విరుగుడు



తమల పాకులు





మునగ ఆకు రసం



మిరియాలు



ఉప్పు



బెల్లం



చింతపండు

**కావలసిన పదార్థములు :** మూడు రాజులు-ఒక్క డోసుకు
తమలపాకులు-10, మిరియాలు-10 గ్రా, ఉప్పు-10 గ్రా,
బెల్లం-కావలసినంత

ఇతర సామాగ్రి : ఒక్క రోజుకి
చింతపండు-1 కేజీ, నీరు-ఒక లీటరు, ఒక కిలో మునగ ఆకుల రసం

**తయారుచేయు విధానము :**
తమిళ సంప్రదాయ సిద్ధ వైద్య చికిత్స ప్రకారం: ముగ్గురు రాజుల చికిత్సా విధానం:
(i) తమలపాకులు, మిరియాలు, ఉప్పు కలిపి పేస్టుగా చేయాలి.
(ii) ఈ పేస్టుకు బెల్లం కలపాలి.


ఇతర పదార్థాల తయారీ :
(i) చింత పండును 15 నిమిషాలు నీటిలో నాన బెట్టాలి.
(ii) నానిన చింతపండు నుండి గుజ్జును వేరుచేసి రసం తీయాలి.
(iii) దీనిలో నీరు, బెల్లం మరియు మునగ ఆకు రసం కలపాలి.
(iv) ఈ మొత్తం మిశ్రమాన్ని బాగా కలపాలి.

**వాడు విధానం :**

(i) మూడు రాజుల మిశ్రమాన్ని మెదటి డోసుగా ఇవ్వండి. (ii) చింతపండు, మునగ, బెల్లంల చిక్కటి 200 మిలీ. మిశ్రమాన్ని రెండు గంటలకు ఒక సారి తాగించాలి. (iii) మధ్యమధ్యలో కొంచెం, కొంచెం మూడు రాజుల మిశ్రమాన్ని తినిపించండి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# Þ¿j jö WO2



కరివేపాకు





బెల్లం



మునగ ఆకు



నిమ్మకాయ

**కావలసిన పదార్థములు :** ఒక రోజుకు మోతాదు

కరివేపాకు - 2 గుప్పెళ్ళు, మునగ ఆకు - 2 గుప్పెళ్ళు, బెల్లం - 100 గ్రా, నిమ్మకాయలు - 6

**తయారుచేయు విధానము :**

(i) కరివేపాకు, మునగ ఆకు, బెల్లం కలిపి పేస్టుగా చేయాలి.

(ii) నిమ్మకాయలను రెండు భాగాలుగా కోయాలి.

**వాడు విధానం :**


(i) ఈ పేస్ట్‌ను రోజుకి రెండు సార్లు తగ్గేవరకు తినిపించాలి.

(ii) ఒక్కసారికి రెండు నిమ్మకాయలను (రెండు బద్దలుగా కోసిన) తినిపించాలి. ఈ విధంగా రోజుకి 3 సార్లు చేయాలి.

**గమనిక :** ఈ ప్రయోగంతో పాటు పొదుగు వాపు వ్యాధికి ఉపయోగించే విధానాన్ని కూడా ప్రయోగించవచ్చు

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి

# I `O¶ WÀO ÞÔk·Y




**వాడు విధానం :**

ఈ క్రింది చూపిన క్రమంలో ఆయా పదార్ధాలను బెల్లం, ఉప్పుతో కలిపి రోజుకి రెండు సార్లు తినిపించాలి.

(i) రోజుకి ఒక తెల్లముల్లంగి రెండుసార్లు చొప్పున 5 రోజులవరకు తినిపించాలి.

(ii) రోజుకి ఒక కలబంద ఆకు రెండుసార్లు చొప్పున 4 రోజులవరకు తినిపించాలి.

(iii) రోజుకి రెండుసార్లు 4 గుప్పిళ్ళు చొప్పున మునగ ఆకు 4 రోజులవరకు తినిపించాలి.

(iv) రోజుకి రెండుసార్లు 4 గుప్పిళ్ళు చొప్పున నల్లేరు కాండాలు 4 రోజులవరకు తినిపించాలి.

(v) రోజుకి రెండుసార్లు 4 గుప్పిళ్ళు చొప్పున కరివేపాకు మరియు 5 గ్రాములు పసుపు తో కలిపి 4 రోజులవరకు తినిపించాలి.

**గమనిక :** చికిత్సకు 15 రోజుల ముందు, పశువుకు పేగులోని పురుగుల నిర్మూలనమునుకు మందు వాడాలి.

వీడియోను యూ ట్యూబ్ లో చూచుట కొరకు QR కోడ్‌ను స్కాన్ చెయ్యండి



ప్రొఫెసర్ ఎన్ పుణ్యమూర్తి నుండి సాంకేతిక సూచనలతో తయారు చేయబడింది (profpunniya@gmail.com)

మరింత సమాచారం కోసం సంప్రదించండి: anand@nddb.coop


**జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ**

ఫోన్:02692-260148, 260149 • ఫ్యాక్స్: 02692-260157

వెబ్‌సైట్: www.nddb.coop

*facebook.com/NationalDairyDevelopmentBoard*



February, 2022


ఇక్కడ పేర్కొన్న సాధారణ మొక్కలు, సుగంధ ద్రవ్యాలు మరియు ఇతర పదార్థాలు సాధారణంగా సురక్షితమైనవిగా పరిగణించబడతాయి మరియు ఇవి కేవలం సూచన మాత్రమే . సరైన వ్యాధి నిర్ధారణ మరియు నిర్వహణ కోసం సమీపంలోని పశువైద్యుడిని సంప్రదించవచ్చు.